ఆర్టీసీ జేఏసీ నూతన కమిటీ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి12: ఆర్టీసీ జేఏసీ రీజియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవంలో బుధవారం నిర్వహించిన ఆర్టీసీ కార్మిక సంఘాల సమావేశంలో నూతన కమిటీ చైర్మన్‌గా ఎంపీ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కొమురయ్య, కన్వీనర్‌గా పుల్లయ్య, కో కన్వీనర్లుగా సారయ్య, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ప్రకాశ్, సురేందర్, కేఎస్ రెడ్డి, ఎస్‌కే కుమార్, ఎంఆర్ రెడ్డి, డీఎం రెడ్డి, సలీం, వీఆర్ చారి, రాజయ్య, గోపిని ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఎంపీ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్ర జేఏసీతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. సమావేశంలో టీఎంయూ, ఎస్ఎంయూ, ఈయూ, బీకేయూ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF PRL. DISTRICT JUDGE : AT KARIMNAGAR
O.S.No. (6) of 2023
Between:-
Reddy Srinivas Reddy & others ...Plaintiffs
And
Pinninti Pushpa Leela & others ...Defendants
To
D-32) Sigulla Komuravva, W/o Late Sigulla Narsaiah, aged about 64 years, Occ: Household, R/o Polampalli village of Thimmapur Mandal of Karimnagar District.
Whereas, the above named plaintiffs have instituted a suit against you and other Defendants for Declaration of title and Recovery of possession & rectification or revenue records in respect of suit schedule lands.
You are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such questions, on the 12th day of March, 2025 at 10.30 A.M. to answer the claim; and further you are hereby directed to file within (30) days of service of this summon a Written Statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.
Take notice that, in default of your appearance the suit will be heard and determined in your absence.
Given under my hand and the seal of the Court, on this the 6th day of January, 2025.
" By order of the Court "
Sd/- Bojaraju Satyanarayana Raju & K. Suveen Yadav
Advocates for Plaintiffs
H.No. 3-7-840, Vavilalapalli, Karimnagar. Cell: 94406 50744.

నమస్తే తెలంగాణ CLASSIFIED
VEHICLE FOR SALE
★Maruthi Swift VXI BSVI-2023, Model: Veh No: TS23 G1114, Contact: INDUSIND Bank. Cell: 99593 45748. NTK-0000
CHANGE OF NAME
★Aeguri Bhagya Laxmi, W/o. Ramesh, D/o. Yellaiah (Old Name) H.No. 8-2-25, Bhavaninagar, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist. have my Name was changed to ANUGULA LAHARI W/o. RAMESH (New Name) NTK-00000
GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్. NT-337308
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

శైవక్షేత్రాలకు ప్రతి డిపో నుంచి బస్సులు

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 12: బస్టాండ్ ఆవరణలోని ఆర్టీసీ సమావేశ మందిరంలో జోనల్ పరిధిలో ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎంలతో జోనల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఖుస్రోషా ఖాన్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రతి డిపో నుంచి బస్సులు నడిపించేలా చూడాలన్నారు. సమావేశంలో ఆర్ఎం రాజు, డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణతో పాటు జోనల్ పరిధిలోని ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు ట్రాన్స్ ఫార్మర్లు ప్రారంభం

ముకరంపుర, ఫిబ్రవరి 12: వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరంలోని టౌన్ -1 సెక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు 100కేవీ, ఒక 160కేవీ, మరో 63కేవీ మొత్తం ఐదు ట్రాన్స్ ఫార్మర్లను బుధవారం ఎస్ఈ మేక రమేశ్‌బాబు, డీఈ రాజం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్ గౌడ్, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

నగరంలో నిర్వహించిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్, టౌన్-5 ఏఈ నజియాజబీన్ పర్యవేక్షించారు. ఈ మేరకు ఏడీఈ, ఏఈతో పాటు సిబ్బందిని బుధవారం ఎస్ఈ మేక రమేశ్ బాబు, డీఈ రాజం అభినందించి సన్మానించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, ఫిబ్రవరి 12: నగరంలోని 11కేవీ సివిల్ హాస్పిటల్ ఫీడర్‌లో ఏబీ స్విచ్ భిగింపు పనులు చేపడుతున్నందున గురువారం పలు ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8.30 నుంచి 11.30గంటల వరకు జానకి చికెన్ సెంటర్, రామాలయం, ఇంద్రనగర్, ప్రశాంత్ నగర్, రెనే హాస్పిటల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వీణవంక, ఫిబ్రవరి 12: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని వీణవంక పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంకకు చెందిన గంట గణేశ్ రెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తుండగా, పట్టుకొని కేసు నమోదు చేశారు. అతడి నుంచి 5 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.

ఎస్సారార్ కళాశాలలో వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్ సైన్స్ సైన్స్ కళాశాలలో కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఇనిస్టిట్యూషన్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో 'పరిశోధన పద్ధతులు ప్రాజెక్టు నివేదిక తయారీ'పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్‌లో వివరించిన అంశాలను విద్యార్థులు నిరంతరం మననం చేసుకుంటూ మంచి పరిశోధకులు కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, డిగ్రీలో ఉన్న రీసెర్చ్ మెథడాలజీ అనే సిలబస్‌కు ఈ వర్క్‌షాప్ ఎంతగానో అవసరమవుతుందని పేర్కొన్నారు. వర్క్ షాప్ కన్వీనర్ బోర్ల నరేశ్, వైస్ ప్రిన్సిపాల్ నితిన్, టి. రాజయ్య, అటానమస్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ పెసరి అజయ్ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనగా, విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే రామకృష్ణ శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కంపెల్లి అర్జున్, డాక్టర్ ఎలిజబెత్ రాణి, డాక్టర్ వి. రాజేశం, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీనివాస్, మేజర్ రైళ్ల సంజీవ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మామిడిపల్లి సత్యప్రకాశ్, డాక్టర్ హరి జ్యోతి కౌర్, అధ్యాపకులు వలంటీర్లు పాల్గొన్నారు.

కరెంట్ షాక్.. నెమలి మృతి

మృతి చెందిన నెమలి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 12: విద్యుత్ షాక్‌తో నెమలి మృతి చెందిన ఘటన తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని ఉపఘ్న హోమ్స్ సమీపంలో చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం కాలనీ గోడ పైన ఉన్న నెమలి ఒక్కసారిగా ఎగిరి వెళ్లేందుకు ప్రయత్నించగా వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కాలనీవాసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

- ఈసీ నిబంధనలకనుగుణంగా విధులు నిర్వహించాలి
- పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : ఎన్నికల సంఘం నిబంధనలు, నియమావళికనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిర్వహణ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఈసీ అందించిన కరదీపికలోని మార్గదర్శకాలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీరోజు నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూర్తిచాలని, ఫారం 16, పీవో డైరీని జాగ్రత్తగా పూరించాలన్నారు. ఓటరు వివరాలు పరిశీలించి గుర్తింపుకార్డుతో సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే విధానాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ఈకార్యక్రమంలో 492 మంది పీవో, ఏపీవోలతో పాటు అదనంగా మరో 103 మందికి పోలింగ్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఓటు హక్కు గల పట్టభద్రుల కోసం 85, ఉపాధ్యాయుల కోసం 18 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీరు ఆయా కేంద్రాల్లో పోలింగ్ విధులు నిర్వహించనున్నారు. నోడల్ అధికారి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి పవన్ కుమార్, డీఆర్‌డీవో శ్రీధర్, మాస్టర్ ట్రైనర్లు అమరేందర్‌రెడ్డి, రజనీష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల నిధులు పంట రుణాలకు జమ చేయవద్దు

కలెక్టరేట్, ఫిబ్రవరి 12 : రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ కింద రైతుల ఖాతాల్లో వేసే మొత్తాన్ని పంట రుణాల కింద జమచేసుకోకూడదని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో నిర్వహించిన రైతు రుణాలు, రికవరీ, పీఎంజీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల పథకాల రుణ లక్ష్య పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు రుణాలు తిరిగి పునరుద్ధరించుకోవడంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ ఆర్థికంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ మాసం వరకు రూ.9,135.26 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.3,871.78 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ.1,735.58 కోట్లు, విద్యా రుణాలకు రూ.53.92 కోట్లు, హౌసింగ్ రుణాలకు రూ.583.92 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.678.25 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ.2,211.81 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 85.10 శాతం పూర్తయినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, డీఏవో భాగ్యలక్ష్మి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్‌కుమార్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.పవన్‌కుమార్, ఎల్‌డీఎం ఆంజనేయులుతో పాటు పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్.వి.వేణుగోపాలాచారి

వీణవంకలో విద్యుత్‌శాఖ అధికారులకు సమస్యలు వివరిస్తున్న మాజీ ఎంపీటీసీ నాగిడి సంజీవరెడ్డి

వీణవంక, ఫిబ్రవరి 12: విద్యుత్ సరఫరాలో వస్తున్న సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్.వి.వేణుగోపాలాచారి సూచించారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం వీణవంక, జమ్మికుంట, జమ్మికుంట రూరల్, ఇల్లందకుంట, తనుగుల, చల్లూరు సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఘన్ముక్లలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గురించి మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, మల్లన్నపల్లిలో లూజ్‌వైర్లు ఉన్నాయని, వల్భాపూర్‌లో విద్యుత్ ఆన్, ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ రఘుపాల్‌రెడ్డి, సిరిసేడులో ఎస్ఎస్2, ఎస్ఎస్5లకు పోల్ వైర్లు వేసి 3 నెలలుగా ఎదురు చూస్తున్నా ఇప్పటి వరకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వంగ రామకృష్ణ అధికారులకు వినతిపత్రాలు అందజేసి, సమస్యలు వివరించారు. అనంతరం చైర్‌పర్సన్ వేణుగోపాలాచారి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అధికారులు, సిబ్బంది జవాబుదారీగా పని చేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కె.రమేశ్ మెంబర్(టెక్నికల్)వరంగల్, చరణ్‌దాస్ మెంబర్ (ఫైనాన్స్) వరంగల్, రామారావు ఇండిపెండెంట్ మెంబర్ వరంగల్, హుజూరాబాద్ డీఈవో లక్ష్మారెడ్డి, వీణవంక ఏఈ సురేశ్వరాచారి, ఇల్లందకుంట ఏఈ సుష్మ, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 12: చేగుర్తి గ్రామంలోని మానేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు 40 మంది పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రత్యేకాధికారికి ఫిర్యాదు చేశారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భజలాలు అడుగంటుతున్నాయని, పొలాల మీదుగా ట్రాక్టర్ల రాకపోకలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏకరువు పెట్టారు. జిల్లా మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇసుకను అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరారు.

15న ప్రశంసా పత్రాల ప్రదానోత్సవం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12 : కలెక్టర్ పమేలా సత్పతి సూచనలు, సహకారంతో మాస్క్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా 12 ఆదివారాల పాటు రోల్ ప్లే శిక్షణ పూర్తి చేశారు. ఈ క్రమంలో 15న సాయంత్రం కళాభారతిలో విద్యార్థుల నాటికల ప్రదర్శన ఉంటుందని, అనంతరం కలెక్టర్, అతిథులు విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తారని ఇనిస్టిట్యూట్ చైర్మన్, రోల్ ప్లే ట్రైనర్ అనసూరి భూనాథాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ప్రేక్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇన్‌చార్జి ఆర్‌వోగా కరీముల్లా ఖాన్

కార్పొరేషన్, ఫిబ్రవరి 12 : నగరపాలక సంస్థ ఇన్‌చార్జి ఆర్‌వోగా కరీముల్లా ఖాన్‌ను నియమిస్తూ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్వో అనారోగ్య సమస్యలతో సెలవుల్లో కొనసాగుతుండడంతో ఆర్‌ఐగా పనిచేస్తున్న కరీముల్లా ఖాన్‌కు ఇన్‌చార్జి ఆర్‌వో బాధ్యతలు అప్పగించారు.

మనుగూరి పురుషోత్తంకు డాక్టరేట్

పురుషోత్తం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్‌గా పనిచేస్తున్న మనుగూరి పురుషోత్తంకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పురుషోత్తం కరీంనగర్‌కు చెందిన ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కవిత్వంపై 'అన్నవరం దేవేందర్ కవిత్వం సమగ్ర అధ్యయనం' అంశంపై ఆచార్య గోన నాయక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను చట్టసభలకు పంపాలి

చిగురుమామిడి, ఫిబ్రవరి 12: ప్రైవేటు రంగాల్లో ఉద్యోగుల భద్రత, ఆరోగ్య భద్రత కోసం ప్రశ్నించే గొంతుకలను చట్టసభలకు పంపాలని, అలాంటి వ్యక్తి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అని బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అరసం రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి మల్లేశం, కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య, తదితరులు మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన పులి ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి12: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన రేణిగుంట్ల సురేశ్(35), జూపాక శ్రీహరి(45) మంగళవారం కాకతీయ కాలువ డీబీఎం 15లో ప్రమాదవశాత్తు పడి పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సురేశ్ మృతిచెందగా, గల్లంతైన శ్రీహరి మృతదేహం బుధవారం గ్రామ శివారులో లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హుజూరాబాద్ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన ప్రభుత్వం

శంకరపట్నం, ఫిబ్రవరి 12: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టి 14 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేకపోతున్నదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం అరకొరగా ఇచ్చిన ప్రొసీడింగ్స్ పత్రాలు సైతం అర్హులకు అందలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు కన్నం సదానందం, బహదుల్లా, కర్ణం సదానందం, తాడవేని రవి, జానపట్ల దేవయ్య, పిట్టల రామస్వామి, సాగర్‌రావు, నరేశ్, సాయిలు, అశోక్, లక్ష్మణ్, శంకర్, కొమురయ్య పాల్గొన్నారు.

ఫార్మసీతో ఉజ్వల భవిష్యత్తు

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి మెడల్ అందజేస్తున్న రమేశ్ రెడ్డి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 12: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఫార్మ్ డీ విభాగం ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఫార్మసీ రంగంతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, లక్ష్యాన్ని ఎంచుకొని కళాశాల వసతులు వినియోగించుకొని ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కష్టపడి చదవాలని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ నరసింహారెడ్డి, హెచ్‌వోడీలు అప్పారావు, రవీందర్ రెడ్డి, రాంప్రసాద్, చంద్రమౌళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన

చిగురుమామిడి, ఫిబ్రవరి 12 : రేకొండ గ్రామంలో చెంచల సంపత్ అనే రైతు సోమవారం ప్రమాదవశాత్తు చింత చెట్టు పైనుంచి పడి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ఈ ఘటనకు కారకురాలంటూ ఓ మహిళ ఇంటి ఎదుట సంపత్ బంధువులు బుధవారం టెంట్ వేసి ఆందోళనకు దిగారు. సంపత్ మృతితో కుటుంబం వీధిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రాజేశ్ ఘటనా స్థలానికి చేరుకొని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు.

యోగా టీం కోచ్‌గా పల్లె హెచ్ఎం లక్కాకుల

యోగాసన క్రీడాకారులతో కోచ్ లక్కాకుల

శంకరపట్నం, ఫిబ్రవరి 12: జాతీయ స్థాయి యోగాసన టీం కోచ్, మేనేజర్‌గా శంకరపట్నం మండలం వెంకటేశ్వర పల్లె పీఎస్ హెచ్ఎం లక్కాకుల వెంకటేశ్వర్ రావు నియామకమయ్యారు. యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 16 వరకు కేరళలోని తిరువనంతపురంలో జాతీయ స్థాయి పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన 24 మంది క్రీడాకారులు మంగళవారం రాత్రి ఒలింపిక్ భవన్ ఎల్‌బీ స్టేడియం నుంచి లక్కాకుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు.

దేశీ డీలర్లకు డిప్లామా సర్టిఫికెట్ల ప్రదానం

విద్యానగర్, ఫిబ్రవరి 12 : కరీంనగర్‌లో బుధవారం కృషి భవన్‌లో ఆత్మ, డీడీఏ, ఎఫ్‌టీసీ ఆధ్వర్యంలో 2023-24 శిక్షణ శిబిరంలో పాల్గొని ఉత్తీర్ణులైన 40మంది డీలర్లకు దేశీ పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించి పట్టాలు అందుకున్న డీలర్స్‌ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఛత్రునాయక్, కేవీకే జమ్మికుంట సైంటిస్ట్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్, వ్యవసాయ పరిశోధన కేంద్రం కరీంనగర్ సైంటిస్ట్ ఉషారాణి, ఫెసిలిటేటర్ రామచంద్రరావు, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి మమత, డీలర్లు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన గూడూరి

కేసీఆర్‌తో సురేశ్

గన్నేరువరం, ఫిబ్రవరి 12: బీఆర్ఎస్